నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

మంగళవారం 3 అక్టోబర్ 2023 TUESDAY, OCTOBER 3, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12




సోన్ : ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మించే స్థలాన్ని చదును చేసిన అధికారులు

- రూ.1,157 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం
- ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ప్రగతి నివేదన సభ
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- పర్యటన, సభను విజయవంతం చేయాలని పిలుపు

# ప్రగతి పండుగకు రామన్న

## రేపు నిర్మల్ జిల్లాలో పర్యటించనున్న మంత్రి కేటీఆర్



దిలావర్‌పూర్‌లోని డెలివరీ సిస్టర్న్ వద్ద ట్రయల్ రన్‌ను పరిశీలిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్..** ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు కేటీఆర్ రేపు(బుధవారం) నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. నిర్మల్ పట్టణం, సోన్, దిలావార్‌పూర్ మండలాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయనున్నారు. ఇలా దాదాపు రూ.1,157 కోట్ల పనుల ప్రారంభోత్సవంలో స్థానిక మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిలతో కలిసి పాల్గొంటారు. ఈ మేరకు అల్లోల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించే భారీ బహిరంగ సభపై ప్రత్యేక దృష్టి సారించారు. నిర్మల్ నియోజకవర్గం నుండే కాకుండా ముథోల్, ఖానాపూర్‌ల నుంచి కూడా భారీ సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ అభిమానులు తరలిరానుండగా.. ఏర్పాట్లు కూడా భారీ ఎత్తున చేస్తున్నారు. కేటీఆర్ పాల్గొనే బహిరంగసభను విజయవంతం చేయాలని అల్లోల పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. **- నిర్మల్, అక్టోబర్ 2(నమస్తే తెలంగాణ)**

### మంత్రి చేయనున్న ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు..

- నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో రూ.714 కోట్లతో చేపట్టిన ప్యాకేజీ-27(శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి ఎత్తిపోతల పథకం)ను ప్రారంభిస్తారు.
- జిల్లా కేంద్రంలో మిషన్ భగీరథ పథకంలో భాగంగా రూ.23.91 కోట్లతో చేపట్టిన ఇంటింటికీ నల్లా నీటి సరఫరాను ప్రారంభిస్తారు.
- పాత తహసీల్ కార్యాలయానికి చెందిన 2.30 ఎకరాల స్థలంలో రూ.10.15 కోట్లతో నిర్మించనున్న సమీకృత మార్కెట్‌కు శంకుస్థాపన.
- రూ.2 కోట్లతో నిర్మించే ధోబీఘాట్ పనులు, రూ.4 కోట్ల టీయూఎఫ్ఐడీసీ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు.
- మంచినీటి సరఫరాను మెరుగు పర్చేందుకు రూ.62.50 కోట్ల పనులకు శంకుస్థాపన.
- సోన్ మండలంలోని పాత పోచంపాడ్ గ్రామ శివారులో 40 ఎకరాల విస్తీర్ణంలో రూ.250 కోట్లతో నిర్మించనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తారు.

..మధ్యపేజీలో



ఎమ్మెల్యే జోగు రామన్నను సన్మానిస్తున్న ఆర్పీలు

## ❖ ఆర్పీల వేతన సంబురం..

**మెప్మాలో విధులు నిర్వహిస్తున్న** రిసోర్స్ పర్సన్స్(ఆర్‌పీ) వేతనాలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై సంబురాలు చేసుకున్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యేతోపాటు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2019లో రూ.4 వేలు, తాజాగా మరో రూ.2 వేల వేతనాన్ని పెంచుతూ సర్కారు నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. వేతనాలు పెంచడంపై ఆర్పీలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపించారు. **- ఎదులాపురం, అక్టోబర్ 2**

## ❖ అరుదైన ఆపరేషన్

- నిర్మల్ వైద్య కళాశాల హాస్పిటల్‌లో చేసిన వైద్యులు

***నిర్మల్ వైద్య కళాశాల హాస్పిటల్‌లో*** వైద్యులు అరుదైన ఆపరేషన్ చేశారు. మహారాష్ట్ర లోని హిమాయత్‌నగర్‌కు చెందిన సాయినాథ్ కొన్నేండ్లుగా మలం వెళ్లే పేగు బయటకు ఉంది. ఆర్థికంగా లేకపోవడంతో ప్రభుత్వ దవాఖానలు తిరిగినా నయం కాలేదు. చాలా మంది హైదరాబాద్‌లోని నిమ్స్, గాంధీ దవాఖానలకు వెళ్లాలని సూచించారు. నిర్మల్‌లో బాగా చేస్తారని తెలిసి గత సోమవారం నిర్మల్ వైద్య కళాశాల దవాఖానలో జాయిన్ అయ్యాడు. సాయి నాథ్‌ను పరిశీలించిన వైద్యులు మంగళవారం ఉచితంగా ఆపరేషన్ చేసి చేశారు. ఈ సోమవారం డిశ్చార్జి చేశారు. ఈ ఆపరేషన్ ప్రైవేట్ దవాఖానల్లో చేస్తే రూ.1.50 లక్షల ఖర్చయ్యేదని సూపరింటెండెంట్ సునీల్ రాథోడ్, డీసీహెచ్ఎస్ దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. **- నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 2**



రోగితో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది



నిర్మల్ టౌన్ : గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ కలెక్టర్ వరుణ్ రెడ్డి, అధికారులు

## గాంధీజీకి ఘన నివాళి

- నిర్మల్, ఆదిలాబాద్‌లో మహాత్ముడి జయంతి
- పాల్గొన్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, రెండు జిల్లాల కలెక్టర్లు

..లోపలి పేజీల్లో